GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 14-04-2026

# అరైవ్ అలైవ్ కార్యక్రమంతో రోడ్డు భద్రతపై అవగాహన

- 99 రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాలు
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి - కలెక్టర్ సూచన
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదాలే – ఎస్పీ హెచ్చరిక
- యువత బాధ్యతగా స్పందించాలి – అధికారుల పిలుపు
- వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ, ప్రతిజ్ఞ కార్యక్రమం

05

# మునుగోడులో రెండు దశాబ్దాలు పైగా పార్టీ కోసం మనోహర్ రెడ్డి

- మునుగోడులో ఈసారైనా మనోహర్ రెడ్డి గెలిచేనా!
- మునుగోడు లో గంగిడి మనోహర్ రెడ్డి రెండు దశాబ్దలు గా బిజెపికి సేవలు!
- గంగిడి మనోహర్ రెడ్డి చేసిన సేవలు మునుగోడులో గుర్తించేనా ప్రజలు!

06



# ట్రెండింగ్‌లో స్టాక్ ట్రేడింగ్ మోసాలు

**రోజుకు రూ. 3 కోట్లకుపైగానే కొట్టేస్తున్న సైబర్‌చీటర్స్**

**అత్యాశతో మోసపోతున్న వారే ఎక్కువ**




స్టాక్ ట్రేడింగ్‌లో భారీ లాభాలిప్పిస్తామంటూ నమ్మిస్తూ ప్రతి రోజు ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో రూ.3 కోట్ల కంటే ఎక్కువగా సైబర్‌నేరగాళ్లు మోసం చేస్తున్నారు. ట్రేడింగ్ మోసాలలో బాధితులంతా అత్యాశకు పోయి మోసపోతున్న వారే ఉండడం ఆందోళన కల్గిస్తోంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్‌ను అడ్డగా చేసుకొని సైబర్‌నేరగాళ్లు బాధితులను ఆకర్షిస్తున్నారు. ఈ స్టాక్ ట్రేడింగ్ ప్రకటనలను చూసి, లింక్‌లు క్లిక్ చేస్తూ నేరగాళ్లు వేసే వలలో చిక్కుతున్నారు. ఆ తరువాత కొంత మొత్తం పెట్టి అదృష్టాన్ని పరీక్షించుకుందామని వెళ్లేవారు కొందరైతే.. సైబర్‌నేరగాళ్లు చెప్పేది నిజమని నమ్మి పెట్టుబడి పెట్టేవాళ్లు కొందరు ఉంటున్నారు. సైబర్‌నేరగాళ్లు స్టాక్ ట్రేడింగ్ మోసాలు చేసేందుకు రోజు రోజుకు కొత్త కొత్త ఎత్తులతో సోషల్‌మీడియాలో ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ ప్రకటనలలో ఏఐ ఆధారిత వీడియోలను సైతం తయారు చేస్తూ, ప్రముఖల వీడియోలు తయారు చేస్తున్నారు. ఇందులో కేంద్ర ఆర్థిక మంత్రి వీడియోలు, ప్రతిపక్ష నాయకుల వీడియోలు, ప్రముఖ సంస్థల ప్రతినిధుల వీడియోలను తయారు చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. ఇలాంటి వాటికి ఎక్కువగా రిటైర్డు ఉద్యోగులు మోసపోతుండడం ఆందోళన కల్గిస్తోంది. ట్రై పోలీస్ కమిషనరేట్లలోని సైబర్‌ఠాణాలకు వచ్చే ఫిర్యాదులలో 70 శాతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ ఉంటుంది. అందులో ఒక్కో కమిషనరేట్ లో ప్రతి రోజు కోటి నుంచి రూ.1.5 కోట్లకుపైగా మోసపోతున్న కేసులు నమోదవుతున్నాయి. వీటిని ఆరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు మరింత పెంచాల్సిన అవసరముంది. అయితే స్టాక్ ట్రేడింగ్ పేరుతో మోసపోతున్న వాళ్లంతా విద్యావంతులే ఉండడం గమనార్హం.

**మల్కాజిగిరిలో ఒకే రోజు నమోదైన కొన్ని ఘటనలు**

వనస్థలిపురంలో నివాసముండే బాధితుడు ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా 10క్రిక్.కామ్ అనే వెబ్‌సైట్ కనిపించింది. దానిని క్లిక్ చేయడంతో వాట్సాప్ గ్రూప్‌కు యాడ్ అయ్యింది. ఆ గ్రూప్‌లో అందరు తాము ఫలాన స్టాక్‌లో పెట్టుబడి పెడితే ఇంత లాభం వచ్చిందంటూ చెప్పుకుంటున్నారు. ఆ మేసేజ్‌లను చూసిన బాధితుడు నిజమని నమ్మి 10క్రిక్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అకౌంట్ క్రియేట్ చేసుకున్నాడు. మొదట రూ. 10 వేలు పెట్టుబడి పెట్టడంతో అందులో నుంచి రూ.వెయ్యి విత్ డ్రా చేసుకున్నాడు. లాభాలు వస్తున్నాయనే నమ్మకం కుదరడంతో దఫదఫాలుగా రూ. 67.83 లక్షలు పెట్టుబడి పెట్టాడు.



08

# ఐలాపూర్ భూములను పేదలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలి

**కబ్జాదారులపై, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేదాకా పోరాటం కొనసాగుతుంది: సిపిఎం నేత కె. రాజయ్య**

# కన్నీళ్ల మధ్యే పరీక్ష రాసి 'స్టేట్ టాపర్' రేంజ్ మార్కులు సాధించిన సృజన

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం బస్తీకి చెందిన గుంటి నవీన్, రేవతి దంపతుల కుటుంబంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, పెద్ద కుమార్తె సృజన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో తల్లిదండ్రులు ఇద్దరూ పరిశ్రమలో కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. సుమారు ఆరు నెలల క్రితం గుంటి నవీన్‌కు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కావడంతో కుటుంబం కష్టాల్లో పడింది. ఆయన ఎన్ఎంజే ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, ఆరోగ్యం మరింత క్షీణించింది. వైద్యులు ఆయన పరిస్థితి విషమంగా ఉందని తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇదే సమయంలో సృజనకు ఇంటర్ పరీక్షలు రావడం మరింత ఒత్తిడిని తీసుకొచ్చింది. ఒకవైపు తండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరోవైపు తన చదువును కొనసాగించడం ఆమెకు పెద్ద సవాలుగా మారింది. అయినప్పటికీ, తండ్రి ఇచ్చిన ప్రోత్సాహాన్ని గుర్తుచేసుకుంటూ ధైర్యంగా పరీక్షలకు హాజరైంది. తన పట్టుదలతో సృజన బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 427 మార్కులు సాధించింది. అయితే, తన విజయాన్ని తండ్రికి చెప్పేలోపే ఆయన మృతి చెందడం కుటుంబాన్ని విషాదంలో ముంచేసింది. ఫలితాలను చూసుకుంటూ తండ్రిని తలచుకొని సృజన కన్నీరు పెట్టుకుంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇంతటి ప్రతిభ కనబరిచిన సృజనను స్థానికులు అభినందిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ నిరుపేద ప్రతిభావంతురాలిని పైచదువుల కోసం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.







# మహనీయుడి వర్ధంతి..చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** శాసనసభ సభాపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని సూరారం కాంగ్రెస్ నాయకులు వక్తలు అభివర్ణించారు. వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన అరుదైన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతూ, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలు మంథని ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది వేసినవని తెలిపారు. అలాగే ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆయన కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా సేవలందిస్తూ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక చిన్న కుమారుడు శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రజలకు సేవ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, చల్ల మహేష్, నాగుల అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చల్ల రాజిరెడ్డి, రత్న మహేష్ రెడ్డి,తులసి మహేష్,ములకల సాంబశివారెడ్డి, గోడిసెల మనీష్, దాసరి సాగర్, శ్రావణ్, భాస్కర్, రాజేశం,ఎల్లంకి రవీందర్, జిల్లెల నాగరాజు, బండం రమేష్, ఓడేటి రవీందర్ రెడ్డి, నరేష్, రామ్మూర్తి,చల్ల రమేష్, చల్ల మహేష్, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల ఆశయాలను కొనసాగిద్దాం.

**ఎల్బీనగర్ ఏప్రిల్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** హస్తినాపురం డివిజన్ పరిధిలోని లక్కీ హోటల్ వద్ద పలు ఎస్.సీ.నాయకులు నూతనంగా నెలకొల్పిన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విగ్రహాలు నెలకొల్పే పనుల్లో పలు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడడం జరిగింది.గత మూడు నెలల్లో ఇతర ప్రదేశాల్లో దాదాపు ఇతర ఆరు విగ్రహాలు నెలకొల్పడం జరిగింది.ఈ విగ్రహాల భాగంలో ఎవరు ఎలాంటి ఇబ్బందులు సృష్టించలేదని తెలిపారు.కానీ ప్రస్తుతం ఇట్టి విగ్రహాలను నెలకొల్పే పనుల్లో భాగంగా కొన్ని అడ్డంకులు వచ్చిన వాటిని తట్టుకొని విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున కక్షసాధింపు ధోరణి లేకుండా సమన్యాయం పాటించాలని కోరారు.ఈ విగ్రహాల జోలికి ఎవరైనా వస్తే ఖబడ్దార్ అని సుధీర్ రెడ్డి హెచ్చరించారు.ఇప్పటి నుండి ఇట్టి చౌరస్తాను నందనవనం అంబేద్కర్ చౌరస్తాగా పిలుద్దాం అని సుధీర్ రెడ్డి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి,శ్రీనివాస్ నాయక్,నాగిరెడ్డి,నర్సింహ,కింగ్ మధు,గోపి మధు,రాజు గౌడ్,అనిత,మేడి యాదగిరి,పర్వతాలు,కృష్ణ,రెడ్డిమాల కృష్ణ,శ్రీశైలం,అయాజ్,శివ,వెంకట్,దయ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ

**- మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు : ఓడేటి లక్ష్మారెడ్డి**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని నెరవేరుస్తూ, 2025-26 వానాకాలం సీజన్‌కు సంబంధించి నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి సూరారం గ్రామ రైతంగం తరుపున కాంగ్రెస్ సీనియర్ నాయకులు (వార్డ్ సభ్యులు) ఓడేటి లక్ష్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక కారణాలతో డబ్బులు జమ కావట్లేదని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి బ్యాంకు సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేశారు. దీంతో సుమారు 200మంది రైతులకు న్యాయం జరిగి బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. మంత్రిని కలిసి సమస్యను పరిష్కరించే దిశగా కృషిచేసిన ఓడేటి లక్ష్మారెడ్డి, ముల్కల రమేష్ రెడ్డి, ఓడేటి రవీందర్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి లకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపూరి శివానందం ని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మరియు యువజన వికాస సమితి అధ్యక్షులు అడ్వకేట్ విజయ్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి శివానందం కృషి చేయాలని ఆకాంక్షించారు. గతంలో సర్పంచ్‌గా సేవలందించిన అనుభవంతో, ఇప్పుడు పటాన్‌చెరు వంటి పెద్ద మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని, ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపూరి శివానందం మాట్లాడుతూ, తనను సన్మానించిన మెట్టు శ్రీధర్ మరియు విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మార్కెట్ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని శివానందం కి అభినందనలు తెలిపారు.



# అల్లందేవిచెర్వు గ్రామంలోని వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ మన గ్రామంలో బైకులు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,లైసెన్సు లేని మైనర్లకు వారి తల్లిదండ్రులు టూ వీలర్లు,ఫోర్ వీలర్లు ఇవ్వకూడదని రోడ్డు భద్రత విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించారు, ప్రజలను ఎప్పటికప్పుడు రోడ్డు భద్రత సూత్రాలను పాటింప చేసేందుకు రోడ్డు భద్రత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్, ఉప సర్పంచ్ ముక్కర్ల కవిత,అంతటి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,సుర్వి సురేష్ గౌడ్, ముక్కర్ల స్వామి యాదవ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి అలివేలు,సుర్వి



లావణ్య,సుర్వి ప్రేమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తదనంతరం గ్రామ సభకు హాజరైన వారిచేత గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ రోడ్డు భద్రత అవగాహన మీద ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మచారి,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గద్ద భవాని లింగారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన,సుర్వి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కేసులకు భయపడేదే లేదు

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు - సట్టు తిరుమలేష్

**రాజపేట, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** అక్రమ కేసులకు ఆధరం బెదరం సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ భాస్కర్ స్థానిక ఎమ్మెల్యే అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉందన్నారు. మాకు తెలంగాణ ఉద్యమంలో పెట్టిన కేసులు కొత్తేమీ కావని ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఈ ప్రాంతానికి సాగు నీళ్లు ఇవ్వాలనే సోయిలేని ఎమ్మెల్యే పోలీసులను ఒత్తిడి చేసి బీఆర్ఎస్ నాయకుల పై కేసులు నమోదు చేయమని పురమాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను కేసులు పెట్టి భయపెట్టే పనులు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని



హితవు పలికారు. గెలిచిన రెండు నెలల నుండి రాజపేట ప్రాంతానికి సాగునీళ్లు అందిస్తామని ప్రగల్భాలు పలికిన నీవు ఇప్పటికే తట్టెడు మట్టిని తీసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోగుల జస్వంత్, కాకర్ల ఉపేందర్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, దగ్గుల విష్ణు, జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, పృథ్విరాజ్, సతీష్, రాజిరెడ్డి, భరత్, ప్రశాంత్, దుర్గయ్య,గణేష్, హరినాథ్, ఎల్లయ్య, బాలయ్య, అశోక్ రెడ్డి, శ్రీను,రాజు, వెంకట్, నవ తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లి నుండి వేములకొండ, గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాలి

సిర్పంగి స్వామి

సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామం నుండి వేములకొండ వరకు మరియు గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పెల్లి వరకు బిటి రోడ్డును వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.గోపరాజుపల్లి గ్రామంలో సిపిఎం పోరుబాట సందర్భంగా స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి వేములకొండ బ్యాంకు పనులు మరియు వ్యవసాయ పనుల నిమిత్తం అనునిత్యం రైతులు ప్రజలు ప్రయాణం కొనసాగించే వేములకొండ గోపరాజుపల్లి రోడ్డు పూర్తిగా గుంతలమయంతో ప్రజలందరినీ తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని అదేవిధంగా గోపరాజు పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ మీదుగా దుపెల్లి గ్రామానికి వెళ్లే లింకు రోడ్డు కాలనీ చివరి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసి అక్కడి నుండి వదిలేసారని ఈ రోడ్డు సౌకర్యం



సక్రమంగా లేకపోవడంతో పక్కనే రాళ్ల నుండి ప్రయాణం కొనసాగిస్తున్నారని, వెంటనే ఈ రోడ్డును దుప్పెల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణం చేయాలని అదేవిధంగా గోపరాజు పల్లి గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు నుండి దుపెల్లి గ్రామానికి వెళ్లే కిలోమీటర్ లింక్ రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేసిన ప్రభుత్వ అధికారులు స్థానిక భువనగిరి,ఆలేరు ఎమ్మెల్యేలు రోడ్డును నిర్మాణం చేయలేకపోయారని ఇప్పటికైనా గ్రామంలోని వేములకొండ గోపరాజుపల్లి రోడ్డుతో పాటు,గోపరాజుపల్లి దుప్పెల్లి రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంగపాక బిక్షం,నాయకులు గాజుల మల్లయ్య,సలిగంజి నరసయ్య,రుద్రపల్లి రామలింగం,ఏటెల్లి నరసింహ,కందుల మత్స్యగిరి,సలిగంజి మురళీకృష్ణ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 14న ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 13తో పూర్తి అయ్యాయి. చివరి పరీక్ష ముగియడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.పట్టణంలోని రెండు కేంద్రాల్లో మొత్తం 268 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరై పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు నిర్వహించడంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగాయి.పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందోత్సాహాలతో కేంద్రాల నుంచి బయటకు వచ్చారు. స్నేహితులతో కలిసి సంబరాలు చేసుకుంటూ, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. క్రమశిక్షణతో పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులను అధికారులు అభినందించారు.మొత్తం మీద ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగియడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయ్యోరి యనయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అంటేనే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసే అవినీతి పార్టీ అని ఆరోపించారు.నిత్యం ప్రజా సేవ చేస్తున్న సీతక్కకు వచ్చిన ప్రజల అభిమానాన్ని ఓర్చుకోలేక బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేయిస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమ నాయకుడు అని చెప్పే క్రిశాంక్ రాజకీయంగా ఎదగడం కోసం కావాలని సీతక్క పై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అసత్యపు ఆరోపణలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం పోషణ్ అభియాన్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో టెండర్లకు 38,130 మొబైల్ ఫోన్లకు 44 కోట్ల టెండర్ కోరారని టెండర్ లో రూ.44 కోట్లతో ప్రతి మొబైల్ ఫోన్ కోసం రూ.11,650/- రూపాయలను వెచ్చించి ఫోన్లను కొనుగోలు చేశారని అన్నారు.ఇకనైనా క్రిశాంక్ నిజాలు తెలుసుకొని అసత్యపు ఆరోపణలు మానుకొని మంత్రి సీతక్కకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల,యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేసిన

### సర్పంచ్ -చెరుకుపల్లి బీరయ్య

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వీధిలైట్లు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి విషయాల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ,వార్డ్ మెంబర్లు, గుర్రం రమేష్, బాలగోని మల్లేష్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, రాచకొండ మనెమ్మ,గణం శివశంకర్, సుర్కంటి జనార్దన్ రెడ్డి, గ్రామ ప్రజలు సిరి పంగి బుచ్చయ్య, కొమ్ము మల్లేష్, చెరుకుపల్లి సత్తయ్య, రాచకొండ నరసింహ, నీళ్ల గణేష్ దాసరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను నేడు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సలిగంజి స్వామి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11వ తేదీన పేద కుటుంబంలో జన్మించి భారతదేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు భారత సమాజాన్ని సమూలంగా సమీకరించిన గొప్ప వ్యక్తులని వారన్నారు. కావున అలాంటి మహనీయుల విగ్రహోష్కరణ కార్యక్రమంలో వివిధ పార్టీలనాయకులతోపాటు వివిధ యువజన సంఘాలు కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.అనంతరం విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించి,మండల అధికారులతో పాటు వివిధ పార్టీల నాయకులకు ప్రజా సంఘాల బాధ్యులకు ఆహ్వాన కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి,పోలబోయిన రమేష్,సలిగంజి శంకర్,పోలేబోయిన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు - సట్టు తిరుమలేష్



**రాజపేట, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి రాజాపేట మండలం చల్లూరు గుట్టల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ దందాపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేట మండలంలోని చల్లూరు గుట్టల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో కూడా చల్లూరు మల్బవాని చెరువులో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంపై పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు తిరుమలేష్, మదర్ డే డైరెక్టర్ సంచల భాస్కర్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎరిగోక జస్వంత్,కాకర్ల ఉపేందర్, బొంగుని ఉప్పలయ్య, నాగిర్తి గోపాల్ రెడ్డి, ఎమ్మా భాస్కర్, పర్యావరణ అనుమతులు, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్,జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్,వేణు,సతీష్, రాజిరెడ్డి, రాముడి, అశోక్ రెడ్డి, భరత్,ప్రశాంత్, హరినాదం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సిర్పంగి స్వామి

### సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసిన ధాన్యపు రాశులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మార్కెట్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే సుమారు గత 15 రోజులుగా రైతులు ధాన్యాన్ని కోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించారని నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు,అకాల వర్షాలు వచ్చి రైతులు ఇబ్బందులకు గురి చేయకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగదని మరోవైపు అనేక గ్రామాల్లో సక్రమమైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో అద్దె స్థలాల్లో ధాన్యాన్ని ఎండబోసుకుంటున్నారని వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కాలయాపన చేయకుండా ప్రభుత్వ మార్కెట్లను ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ,సహాయ కార్యదర్శి కందుల మత్స్యగిరి,నాయకులు సంగపాక బిక్షం,రుద్రపల్లి రామలింగం,గ్రామ రైతులు రామ్ రెడ్డి,మత్స్యగిరి, నరసింహ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిల హవా

### సత్తా చాటిన విద్యార్థినిలను సన్మానించిన మైనార్టీ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఇటీవలే వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కల్వకుర్తి మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి పలువురి మన్ననలు పొందారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో హరిణి 976, అఖిల 973, పూజా 970 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సమీరా 991, యాస్మిన్ 986, రాణి 983, సలోమి 974, భవ్య 966 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం ప్రణవి 466, నసీహ 462, రుబీనా 461 మార్కులు సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరం సలేహ 436, సిమా 434, రుమీష 433 మార్కులు సాధించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మొహమ్మద్ సోఫీ సోమవారం మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్, షేక్ ఏజాస్ లు హాజరై విద్యార్థినులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ద్వారా నిరుపేద కుటుంబాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఈ అవకాశాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అధ్యాపకులతో పాటు ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు ఎండి జహీర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముక్తాధర్, అఖిల్,రహీం,విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మర్యాదపూర్వకంగా ఎమ్మార్వో ను కలిసిన

కాటం వెంకటేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబుకే శాలువాతో సన్మానించిన చిట్యాల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు సర్పంచ్ కాటశీ వెంకటేశంవారి వెంట పెద్దకాపర్తి ఉప సర్పంచ్ ఓర్సు సైదులు కురు యాదయ్య దేవస్థాన డైరెక్టర్ ఏర్పుల నరసింహ కలిసిన వారిలో ఉన్నారు.

## స్వచ్ఛత కోసం కదిలిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు

పర్యావరణ పరిరక్షణ కు కృషి....

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** వారంతా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఎక్కడో ఏసీ గదుల్లో కూర్చో కుండా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయి,, ఉన్న చెట్లు తరిగిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి. సొసైటీలో తమ వంతు పాత్ర పోషించి పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకుంటున్నారు. ఇంట్రెక్ ఇండియా, వృక్షిత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ప్రతి శని ఆదివారాల్లో సభ్యులందరూ కలిసి క్లీన్ డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఏరివేస్తున్నారు. అందులో భాగంగా మియాపూర్, అమీన్ పూర్ చెరువు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అక్షిత, రశిక, రోష్నిత్ లు మాట్లాడుతూ తాము ఒక టీం గా ఏర్పడి 2019 నుండి ఇలాంటి డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ లో 5 వేల మంది సభ్యులు ఉన్నారని, 45 నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల శుభ్రతతో పాటు మొక్కలు నాటుతున్నామని పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని, చెట్లను పెంచుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చెట్లను పెంచుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని అందరం కలిసి మన నగరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్ వికాష్ ఆజేష్ శర్మ, భువన్ ఇలస్, మహునా, యష్ రాజ్, లౌకిక్, మౌనిక, హరి ఎం, భువి, కిత్విక, రాకేష్, నివేదిత, జిలేక్, సచిన్, కౌశిక్ మరియు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# అరైవ్ అలైవ్ కార్యక్రమంతో రోడ్డు భద్రతపై అవగాహన

- 99 రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాలు
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి కలెక్టర్ సూచన
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదాలే ఎస్పీ హెచ్చరిక
- యువత బాధ్యతగా స్పందించాలి అధికారుల పిలుపు
- వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ, ప్రతిజ్ఞ కార్యక్రమం




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని నల్సాబ్‌గడ్డలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించరాదని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ... జిల్లాలో వారం రోజుల పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలని, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువత ప్రమాదాల సమయంలో వెంటనే స్పందించి సమీప పోలీస్ స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్‌స్పెక్టర్ రామునాయుడు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైలర్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయంలో హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** కాటేదాన్ డివిజన్ పరిధి మైలర్ దేవ్ పల్లి ప్రాంతంలోని హనుమాన్ దేవాలయ మైదానంలో హిందూ సమ్మేళనం కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ ప్రాంతాల హిందూ సమాజ ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు ఈ కార్యక్రమంలో హాజరై య్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని అజేయమైన శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 1925లో స్థాపించబడిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ప్రయాణాన్ని కొనసాగిస్తున్న తరుణంలో, ప్రస్తుత పరిస్థితుల్లో ఎదురవుతున్న సవాళ్లను ఐకమత్యంతో ఎదుర్కొనే అవసరం ఉందని పేర్కొన్నారు. సమరసత, సేవాభావం, స్వధర్మ నిష్ఠ, ఏకాత్మత వంటి విలువలను ప్రతి ఒక్కరిలో పెంపొందించేందుకు ఈ హిందూ సమ్మేళనం వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ హిందూ సమ్మేళనం ఈ నెల 19వ తేదీన సాయంత్రం 5 గంటలకు మైలార్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయ మైదానంలో నిర్వహించబడనుంది అన్నారు. ఈ కార్యక్రమానికి పూజనీయ స్వామిజీ , రాష్ట్ర సేవికా సమితికి చెందిన జి. అనంత లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే భాగ్యనగర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ మూల మహేంద్ర వక్తగా పాల్గొననున్నారు. హిందూ సమాజంలో గౌరవం, ఐక్యత, సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. "గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదంతో సమాజ ఐక్యతను బలపరచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అక్రమాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

- మరబోయిన రవి యాదవ్, సానే విజయకుమార్ రెడ్డి....
- జెవి కాలనీ పార్క్‌పై అక్రమ ఆక్రమణలు ప్రజా ఆస్తిని కాపాడాలి....
- పార్క్ మా హక్కు ఆక్రమణలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ పార్క్‌పై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ –పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం, మరో భాగాన్ని వాహనాల పార్కింగ్‌గా వినియోగించడం, పెద్ద పెద్ద భవనాలు తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకురావడం. ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. "ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది – ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోంది!" అని తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రజా ఆస్తి అయిన ఈ పార్క్‌ను కాపాడటం మనందరి బాధ్యత. అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలి. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి!" అని గట్టిగా డిమాండ్ చేశారు. పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వద్దు పాఠశాల ప్రాంగణంలో కరెంట్ స్థంభాలు తొలగించాలి : ప్రధాన ఉపాధ్యాయిని బి. ప్రమీల



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ మండలం పరిధిలోని నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు కరెంట్ స్థంభాలు విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారాయని ప్రధాన ఉపాధ్యాయిని బి. ప్రమీల తెలిపారు. చిన్నారులు ఆడుకునే సమయంలో ప్రమాదం జరిగే అవకాశముందని ఉపాధ్యాయులు మమత, లక్ష్మి, మహేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, పాఠశాల పరిసరాల్లో స్ట్రీట్ లైట్లు సరిగా పనిచేయకపోవడంతో రాత్రి సమయంలో అనుమానాస్పద వ్యక్తులు లోపలికి రావడం జరుగుతోందని తెలిపారు. ఇది పాఠశాల భద్రతకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు.కాబట్టి, కరెంట్ స్థంభాల సమస్యపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, పాఠశాల ప్రాంగణం నుండి స్థంభాలను తొలగించాలని కోరుతున్నారు. అలాగే, స్ట్రీట్ లైట్ల సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రేమావతి పేట ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**100కు పైగా మొక్కలు నాటిన విద్యార్థులు**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజ్యాంగ నిర్మాత, అపర మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రేమావతి పేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునీరా బేగం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రధానోపా ధ్యాయురాలు మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న కుల, మత, వర్ణ మరియు లింగ వివక్షలకు వ్యతిరేకంగా అంబేద్కర్ జరిపిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆర్థిక సమానత్వం కోసం ఆయన పడిన తపనను వివరించారు. జయంతి వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి 100కు పైగా మొక్కలను నాటారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని విద్యార్థులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. శాంత, రేణూ దేవి విద్యార్థులు పాల్గొన్నారు.




# మునుగోడులో రెండు దశాబ్దాలు పైగా పార్టీ కోసం మనోహర్ రెడ్డి

- మునుగోడులో ఈసారైనా మనోహర్ రెడ్డి గెలిచేనా!
- మునుగోడు లో గంగిడి మనోహర్ రెడ్డి రెండు దశాబ్దాలు గా బిజెపికి సేవలు!
- గంగిడి మనోహర్ రెడ్డి చేసిన సేవలు మునుగోడులో గుర్తించేనా ప్రజలు!



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** గంగిడి మనోహర్ రెడ్డి అంటే ఈ పేరు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ,తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యకర్తలకు సుపరిచితుడు గంగిడి మనోహర్ రెడ్డి. డా.మనోహర్ రెడ్డి గంగిడి బీజేపీలో 30 సంవత్సరాలకు పైగా సంస్థాగత అనుభవం కలిగి, విద్యార్థి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు, ఎన్నికల నిర్వహణ వరకు నిరంతర సేవ చేశారు. రాష్ట్ర స్థాయి రాజకీయ కార్యక్రమాల ప్రణాళిక, నిర్వహణలో కీలక పాత్ర పోషించి విజయవంతం చేశారు.


**విద్యార్థి & ఏబీవీపీ నాయకత్వం**

- సైఫాబాద్ పీజీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో స్టూడెంట్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ (198586) నుంచి జనరల్ సెక్రటరీ (198687) వరకు ఎదిగారు
- జాతీయ కార్యవర్గ సభ్యుడు
- ఏపీ రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ నగర అధ్యక్షుడు
- ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ ఇన్‌చార్జ్
- 'చలో కాశ్మీర్' ఉద్యమం (1992)కు నాయకత్వం వహించి, శ్రీనగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు
- ఈఏఎంసెట్ స్కాం (1992)ను బయటపెట్టి, ఉస్మానియా యూనివర్సిటీ భూముల రక్షణ ఉద్యమానికి నాయకత్వం వహించారు.
- విద్యార్థి ఉద్యమాల కారణంగా రెండుసార్లు జైలుకు వెళ్లి, రెండు సందర్భాల్లోనూ విజయం సాధించారు.

**ఏబీవీపీ నుండి బిజెపి మునుగోడు నియోజకవర్గం వైపు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి**



మనోహర్ రెడ్డికి అప్పటి బిజెపి పార్టీ అప్పజెప్పిన బాధ్యత తో 2008 సంవత్సరం నుండి మునుగోడు నియోజకవర్గ బాధ్యతలు తీసుకొని కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితంగా ఉన్న భారతీయ జనతా పార్టీని ప్రతి గ్రామంలో గ్రామ శాఖలు ఏర్పాటు చేసి మారుమూల ప్రతి తండా లో భారత జనతా పార్టీని తీసుకువెళ్లాడు, అప్పటికే కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అడ్డాగా ఉన్న,మనోహర్ రెడ్డి ధైర్యం తో కమలం జెండా కోసమై తిరగని గ్రామం లేదు ఈయన అడుగు పడని ఊరు లేదంటే నమ్మరు, మునుగోడు నియోజకవర్గం అంతా విస్తారంగా తిరిగి గ్రామ శాఖలు ఏర్పాటు చేసి ఎన్నో పోరాటాలు చేశాడు గంగిడి మనోహర్ రెడ్డి, రెండు దశాబ్దాలు గా పార్టీ కార్యకర్తలకు నేనున్నాను అంటూ అండగా ఉంటూ కార్యకర్తలు ఎదుగుదలలో క్రియాశీలకంగా వ్యవహరించాడు,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేస్తు ఎంతోమందికి పార్టీ లో రాష్ట్రస్థాయిలో బాధ్యతలు పొందేలా చేశాడు, గ్రామాలలో స్థానికంగా బిజెపి పార్టీ బలపడేటట్లు నాయకులను కార్యకర్తలను ప్రోత్సహించి కమలం జెండా పట్టేలా ముందుండి నడిపించాడు మనోహరుడు, మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్థానిక ఎన్నికలలో నిలబడేలా ప్రోత్సహించారు. మనోహర్ రెడ్డి పిలాయిపల్లి కాలువ ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లోని గ్రామాలకు సాగునీరు రావడానికి పోరాటం చేశారు. నక్కలగండి ప్రాజెక్టు ద్వారా చర్లగూడెం రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గానికి నీరు రావాలని ప్రాజెక్టుని త్వరగా పూర్తి చేయాలని ఎన్నో ధర్నాలు నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ చేనేత సమస్యలపై పోరాటాలు నిర్వహించారు, కరోనా మహమ్మారి సమయంలో మునుగోడు నియోజకవర్గంలోని వేల పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు దగ్గరుండి పంపిణీ చేశారు. బీజేపీ నల్గొండ జిల్లా కార్యాలయ నిర్మాణాన్ని పర్యవేక్షించి, రాష్ట్రంలో ఉత్తమ కార్యాలయాలలో ఒకటిగా నిలిపారు. ఖిబిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్ షా, వెంకయ్య నాయుడు, స్వర్గీయ సుష్మా స్వరాజ్, జె.పీ. నడ్డా ను నియోజకవర్గంలో ఆహ్వానించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఒక చక్కటి ప్రణాళికతో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామని ,ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 2009 లో మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేస్తే ఓటమి ఎదురైనా,2014 లో



నిరాశ వహించిన 2018లో ఇలా ప్రతిసారి పార్టీ అప్పజెప్పిన బాధ్యతతో ప్రయత్నించిన పరాభావం ఎదురైన మునుగోడు నియోజకవర్గాన్ని వదలలేదు, కార్యకర్తలకు అండగా నిలబడ్డాడు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసి బిజెపిలోకి వచ్చాక కూడా పార్టీ చెప్పిన బాధ్యతతో రాజగోపాల్ రెడ్డికి అండదండగా నిలిచి ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించాడు. 2023 సాధారణ ఎన్నికల్లో కూడా చలమల్ల కృష్ణారెడ్డి బిజెపి లోకి వచ్చి పోటీ చేస్తే పార్టీ నిర్ణయం ప్రకారం పూర్తిగా సహకరించి గ్రామ గ్రామనా తిరిగాడు,

**ప్రజాసంగ్రామ యాత్ర ప్రముఖ్ గా సమర్థంగా యాత్ర నిర్వహించి బిజెపి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదిగేలా**

బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అయ్యాక ప్రజా సంగ్రామ యాత్ర ప్రముఖ్ గా బాధ్యతలు తీసుకొని భాగ్యనగర్ నడిబొడ్డున పాతబస్తీ లో భారీ బహిరంగ సభ నిర్వహించి, గ్రామ గ్రామనా రాష్ట్రమంతా పాదయాత్ర తో కాషాయ పార్టీ నీ రాష్ట్రంలో బిజెపి అధికారంలో వచ్చేలా పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహించాడు, అప్పటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేశాడు గంగిడి మనోహర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ సమయంలో కిషన్ రెడ్డి నిర్వహించిన తెలంగాణ పోరు యాత్రలో ఆయన వెంటే నడిచాడు.

**ఈసారి మునుగోడులో కమలం జెండా ఎగిరేనా!**

స్థిరంగా మునుగోడు నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ను పెంచుకుంటూ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 3 ముగ్గురు కౌన్సిలర్ల విజయంలో మొన్నటి స్థానిక ఎన్నికలలో 12 మంది సర్పంచులు గెలిచేలా ఉప సర్పంచ్లు గెలిచేలా ,వార్డు మెంబర్లు గెలిచేల కీలకంగా వ్యవహరించాడు, ఇలా దశాబ్దాలుగా తన జీవితాన్ని పార్టీ కోసం ఒక క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తగా నాయకుడిగా ఎందరికో ఆదర్శంగా ఉండే నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేస్తుంది అని చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ కమల నాయకుడు అడుగులు ఏ విధంగా ఉంటాయన్నది ఆయన అభిమానులు పార్టీ శ్రేణుల్లో చర్చ! కానీ కమలం జండా సైనికులు మాత్రం ఎలాగైనా ఈసారి కమలం జెండా ఎగరేయాలని మునుగోడు లో పాగా వేయాలని పార్టీ కోసం కృషి చేస్తున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన “పది“ పరీక్షలు

- 99.80 శాతం హాజరు నమోదు
- మే నెలలో ఫలితాలు విడుదల
- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారంతో జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు. జిల్లాలో మొత్తం 10,658 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకోగా, అందులో 10,637 మంది హాజరయ్యారు. కేవలం 21 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారని, దీంతో 99.80 శాతం హాజరు నమోదైందని డీఈఓ పేర్కొన్నారు. ఈ స్థాయి హాజరు శాతం జిల్లా విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన



భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు కొనసాగిన ఈ పరీక్షలు సజావుగా పూర్తయ్యాయి. చివరి రోజైన సోమవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. పరీక్షలు పూర్తికాగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతూ ఈ క్షణాలను గుర్తుండిపోయేలా చేసుకున్నారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యమైన సిబ్బందికి డీఈఓ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలిపారు. ఇక పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను మే నెలలో విడుదల కానున్నట్లు డిఇఓ వెల్లడించారు. ఫలితాల విడుదల అనంతరం ఉన్నత విద్యలో అడుగు పెట్టేందుకు విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని డిఇఓ తెలిపారు. లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర అధికారులు తనిఖీ చేసినట్లు డీఈవో తెలిపారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

- కేజీబీవీ పాఠశాలకు రూ.80వేలు విలువగల సామాగ్రిని అందజేసిన ఆర్జెడి ఎం సోమిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** బాలికలు విద్య, క్రీడలు, సాంకేతికత వంటి అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాసంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి ఆకాంక్షించారు. బాలికల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, సృజనాత్మకత ఎంతో అవసరమని ఆర్జెడి సోమిరెడ్డి పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సోమవారం సందర్శించిన ఆర్జెడి సోమిరెడ్డి, విద్యార్థినుల అవసరాలను గతంలో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో సుమారు రూ.80 వేల విలువైన పలు అవసరమైన పరికరాలను కేజీబీవీ పాఠశాలకు అందజేశారు. అందులో భాగంగా 30 లీటర్ల సామర్థ్యం గల రెండు చల్లని తాగునీటి విద్యుత్ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ కోసం బీపీ కొలిచే యంత్రం, థర్మామీటర్, స్టెతస్కోప్, బరువు కొలిచే యంత్రం వంటి వైద్య పరికరాలను సమకూర్చారు. పాఠశాలలో ప్రత్యేకంగా సిక్ రూమ్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థినుల ఆరోగ్య పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా ఈ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆర్జెడి సోమిరెడ్డి గతంలో ఈ విద్యాలయాన్ని సందర్శించిన సమయంలో పాఠశాలలో ఉన్న సౌకర్యాల లోపాలను గుర్తించిన ఆయన, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సోమవారం ఆయన స్వయంగా పరికరాలను అందజేసి ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆర్జెడి సోమిరెడ్డి మాట్లాడుతూ.., గ్రామీణ ప్రాంతాల బాలికలు విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కేజీబీవీలలో చదువుతున్న విద్యార్థినులు సృజనాత్మకత, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించుకుని



భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, యోగా, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యకలాపాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్యం బలంగా ఉంటేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలమని వివరించారు. బాలికల విద్యాభివృద్ధి ద్వారా సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం పెరుగుతాయని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక పాఠశాలల నుండి కేజీబీవీకి 10 కంప్యూటర్ టేబుల్ లను రానున్న రెండు రోజుల్లో సమకూర్చనున్నట్లు ఆర్జెడి తెలిపారు. అంతకుముందు కేజీబీవీ ఉపాధ్యాయులతో సమావేశమై పలు విద్య అంశాలపై చర్చించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేయల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత, పాఠశాల సిబ్బంది, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థినులు తమకు అందించిన సదుపాయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆర్జేడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# దైద రవీందర్ కు ఆహ్వానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామం నందు 20/04/2026 నాడు శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ శుభహ్వానము కార్యక్రమానికి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ స్వగృహం వెళ్లి ఆహ్వానించిన ఆరెగూడెం



సర్పంచ్ నాగంపల్లి శ్యామ్

# విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్న

- సర్పంచ్ సౌజన్య రాజుగౌడ్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో గత



కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా సమస్యలు అనేకం ఉన్నాయి అందులో ప్రధానంగా ఏదైనా పండుగలు జరిగినప్పుడు లోడ్ ఎక్కువ పడడం వలన గ్రామంలోని కరెంటు వైర్లు వేడెక్కి తెగిపోవడంతో గుండు లింగస్వామి ఇంటి దగ్గర ఉన్న కరెంటు లైన్లు అనేకసార్లు తెగిపడి విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగడమే కాకుండా ప్రజలకు ప్రమాదకరంగా మారిన సంఘటనలు అనేకం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి నుండి పాత ఊరుకు వెళ్లే కరెంటు లైన్ లూస్ లైన్ ఉండడం, ఇతర సమస్యలను గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లగా దానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దివ్య ఆదేశాల మేరకు అల్లందేవిచెర్వు గ్రామ లైన్మెన్ గణేష్ నేతృత్వంలో నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది, దీనితోపాటు మిగతా సమస్యలను కూడా అతి తొందరలో పరిష్కరిస్తామని ఏఈ దివ్య, లైన్మెన్ గణేష్, గ్రామ సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పుల నగేష్ తదితరులు పాల్గొన్నారు

# మహానీయుడి వర్ధంతి..చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** శాసనసభ సభాపతి పదవికే వన్నె తెచ్చిన



మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని సూరారం కాంగ్రెస్ నాయకులు వక్తలు అభివర్ణించారు. వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన అరుదైన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతూ, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలు మంథని ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది వేసినవని తెలిపారు. అలాగే ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆయన కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా సేవలందిస్తూ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, చల్ల మహేష్, నాగుల అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి చల్ల రాజిరెడ్డి, రత్న మహేష్ రెడ్డి,తులసి మహేష్,ములకల సాంబశివారెడ్డి, గోడిసెల మనీష్, దాసరి సాగర్, శ్రావణ్, భాస్కర్, రాజేశం,ఎల్లంకి రవీందర్, జిల్లెల నాగరాజు, బండం రమేష్, ఓడేటి రవీందర్ రెడ్డి, నరేష్, రామ్మూర్తి,చల్ల రమేష్, చల్ల మహేష్, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళు లు అర్పించారు.

# ఐలాపూర్ భూములను పేదలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలి

**కబ్జాదారులపై, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేదాకా పోరాటం కొనసాగుతుంది**

**సిపిఎం నేత కె. రాజయ్య**



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:**ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేసిన అపార్ట్మెంట్లు, ఫామ్ హౌస్‌లు మరియు ఇతర నిర్మాణాలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె. రాజయ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐలాపూర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం మొత్తం 1265 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో 861 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే స్వాధీనం చేసుకోవడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న భూమిని వెంటనే పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పటాన్ చెరు ప్రాంతంలో అనేక మంది వలస కార్మికులు సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ భూమి లేదని చెప్పడం, మరోవైపు వందల ఎకరాలు కబ్జాకు గురవుతున్నా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. పటాన్ చెరు ప్రాంతం మినీ భారతదేశంలా ఉండటంతో అందరికీ ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలని, బెదిరింపులు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే కబ్జాలకు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

# అట్టడుగు వర్గాలకు విద్యే ఆయుధం:అంబేద్కర్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(క్రైమ్ మిర్రర్):** అతను పుట్టకుండా ఉండి ఉంటే ఈ మాట ఊహించడానికే కష్టం. జాతి మొత్తం ఎక్కువలు,తక్కువ లతోని నిండిపోయేది. బానిసత్వం అట్లానే ఉండిపోయేది. బడుగు, బలహీన వర్గాల బతుకులు మారకుండాపోయేవి. ఒక్క మాటలో చెప్పాలంటే మనుషులు మనుషుల్ల బ్రతికే అవకాశమే లేకుండాపోయేది. కుల, మత,భేదాలు లేని జాతి కోసం జీవితాంతం పోరాడిన గొప్పోడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చదువుకోవాలంటే కులం అడ్డమొచ్చింది. మంచినీరు త్రాగాలి అంటే జాతి అడ్డు పడ్డది. పనులు చేసే కాడ దండం పెట్టుడుకాడ, ఇది గది అని లేదు, అన్ని జాగల్లా అప్పట్లా తక్కువ కులపోళ్ళకు కులమే నరకం చూపించ్చేటిది. 1891 ఏప్రిల్ 14న తక్కువ కులంగా ముద్రపడిన మహర్ కులంలో పుట్టిననాడు అంబేద్కర్. మిగతా వాళ్ల లెక్కనే అంబేద్కర్ కూడా చిన్న వయసులోనే మస్తు బాధలు పడ్డాడు. అయితే అందరిలెక్క అంబేద్కర్ భేదిరిపోలే తన లెక్క ఎవరు బాధపడొద్దని, తక్కువ కులంలో పుట్టెటోళ్ళ భవిష్యత్ మంచిగా ఉండాలని ఆలోచించాడు. ముంబైలోని హెల్ఫిన్ స్టోన్ హైస్కూల్‌లో చదివినప్పుడు, కుల పిచ్చి ఎట్లుందో అంబేద్కర్ కి అర్థమైంది. అంటరాని కులంలో పుట్టినటువంటి అంబేద్కర్ ని క్లాస్ రూమ్ లోకి కూడా రానియ్యాలే, బయటనే ఉండి పాఠాలు విన్న అంబేద్కర్, చదువులో ఎప్పుడూ టాపర్ వచ్చేటోడు. 1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిండూ. 1912 లో ముంబై యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందినాడు. తర్వాత బరోడా రాజు సంస్థానంలా ఏడాదిపాటు గుమస్తా గిరి చేసిండు. అప్పుడు అంబేద్కర్ సత్తా ఏందో జనాలకు తెలిసొచ్చింది. అంబేద్కర్ మస్తు తెలివైన వాడని బరోడా రాజు గుర్తుపట్టి పై చదువుల కోసం అమెరికాకు పంపించిండు. గట్ల కొలంబియా యూనివర్సిటీలో పీజీ,పీహెచ్ డి పూర్తి చేసిండు అంబేద్కర్. తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరి చదువుకున్నాడు. 1921,1923 ల రెండు డాక్టరేట్లు పొందినాడు. అంబేద్కర్ కు నాలుగు పీహెచ్ డి డాక్టరేట్లు సంపాదించిన గొప్పవాడిగా అంబేద్కర్ పేరు సంపాదించుకున్నాడు. 1926 ల లాయర్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టినాడు అంబేద్కర్. అప్పుడే అంటరానితనం మీద మొదటిసారి పిడికిలి బిగించిండూ. బహిష్కృత హితకారిణి సభ అనే సంస్థ ఏర్పాటు చేసి దళితుల అభ్యున్నతి కోసం కష్టపడింద్రూ. అట్టడుగు వర్గాలకు చదువే ఆయుధమని ప్రచారం చేసిండు అంబేద్కర్. అంటరాని కులస్తులుగా ముద్రపడిన వాళ్లందరినీ గుళ్లలోకి తీసుకుపోయిండూ. వాళ్ల మీద ఉన్న నిషేధాన్ని ఎదిరించి చెరువులల్లో మంచినీళ్లు త్రాగేటట్టు చేసిండూ. కులం జులుం మీద తిరగబడ్డాడు అంబేద్కర్. 1936 ల ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టి ముంబయి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి పోటీ చేసిండు అంబేద్కర్. ఆ తర్వాత ఒక రాజకీయ పార్టీలో చేరి దళితుల గొంతుక వినిపించాడు. తక్కువ కులం వాళ్ళకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పట్టుబట్టిండూ. దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిండూ అంబేద్కర్. అదే టైంలో దేశానికి దశ దిశ చూపేందుకు రాజ్యాంగ రచన బాధ్యతలు తీసుకున్నాడు.రాజ్యాంగం రాసిన కమిటీకి చైర్మన్‌గా పనిచేసిండు అంబేద్కర్.బడుగుల బతుకులు మార్చేందుకు ఉద్యోగాల్లో, చదువుల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చినాడు.భారత రాజ్యాంగం ఇంత మంచిగా ఉంది అంటే దానికి అంబేద్కర్ తెలివితేటలే కారణమని ఇప్పటికీ గొప్పగా చెప్పుకుంటారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ బౌద్ధమతం తీసుకున్నాడు అంబేద్కర్. బడుగులు, అనగా తొక్కిన వాళ్లందరి బ్రతుకులు మార్చేందుకు జీవితాంతం పోరాటం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న కన్నుమూశాడు. తాను తీసుకువచ్చిన చైతన్యాన్ని వీలైనంత ముందుకు తీసుకు పొండి, చేతకాకపోతే అక్కడే వదిలేయండి అంతేగానీ వెనుకకు మాత్రం తీసుకోవద్దని అంబేద్కర్ చెప్పినాడు. గట్ల అంబేద్కర్ నింపిన చైతన్యం కోట్లాదిమందిలో ప్రవహిస్తూనే ఉంది. ( ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా) గుండమల్ల సతీష్ కుమార్.



# ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దాం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కలెక్టర్ చాంబర్లో 'రహ్-వీర్' పథకం మరియు ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు.ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ప్రభుత్వం 'రహ్-వీర్' పథకం కింద రూ.25,000 వరకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. క్షతగాత్రులకు సహాయం చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అపోహలను ప్రజలు విడనాడాలని, సమయానికి అందించే సహాయం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఆమె అన్నారు. జిల్లా వ్యాప్తంగా 'అరైవ్అలైవ్' కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి అరుణతో పాటు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**పాల్గొన్న మెట్టు శ్రీధర్, యువజన వికాస సమితి అధ్యక్షులు అడ్వకేట్ విజయ్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపూరి శివానందం ని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మరియు యువజన వికాస సమితి అధ్యక్షులు అడ్వకేట్ విజయ్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి శివానందం కృషి చేయాలని ఆకాంక్షించారు. గతంలో సర్పంచ్‌గా సేవలందించిన అనుభవంతో, ఇప్పుడు పటాన్‌చెరు వంటి పెద్ద మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని, ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపూరి శివానందం మాట్లాడుతూ, తనను సన్మానించిన మెట్టు శ్రీధర్ మరియు విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మార్కెట్ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని శివానందం కి అభినందనలు తెలిపారు.

